# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 113 | వరంగల్ | ఆదివారం, 11 జనవరి 2026 | పేజీలు : 02


# మినీ మేడారం జాతరను విజయవంతం చేయాలి

- **వరంగల్ ఎంపీ కడియం కావ్య**
- **ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య , మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో జరగనున్న మినీ సమ్మక్క సారలమ్మ జాతరల ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా జాతర కమిటీ చైర్మన్లను, సర్పంచుల ను జాతరలో చేయాల్సిన ఏర్పాట్లను, తీసుకోవాల్సిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మె ల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 8ప్రాంతాలలో జరిగే సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతరలను ఘనంగా నిర్వహిం చాలని అన్నారు.నియోజకవర్గ పరిధిలో జాతరల నిర్వ హణకు 54లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రతీ జాతరకు తహసీల్దార్ ఇంచార్జ్ గా విద్యుత్, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, పోలీస్ శాఖల అధికారుల తో పాటు జాతర కమిటీ చైర్మన్లు, సర్పంచులుతో కమిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కమిటీ 12తేదీలోపు చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రతిపాదనలు సిద్ధం చేసి 13వ తేదీన కలెక్టర్ కు అందించాలని అన్నారు. జనగామ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూభక్తులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా జాతరలను నిర్వహించాలని అన్నారు. తహసీల్దార్, ఎంపిడివోలు ఇంచార్జ్ గా కమిటీలు 12వ తేదీలోగా ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. జాతర వద్దకు రోడ్డు ఫార్మేషన్, విద్యుత్, మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు, పారిశుధ్యం వంటి వసతులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖలు సమర్థవంతంగా పని చేయాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా జా తరలను విజయవంతంగా నిర్వహించాలని ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లా డుతూభక్తుల భద్రత, సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా మినీ మేడారం జాతర ఏర్పాట్లు కొనసాగాలని వరంగల్ పార్ల మెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అధికారులకు సూచించారు. జాతర నిర్వహణలో ఎక్కడైనా లోటుపాట్లు ఉన్నట్లయితే వాటిని వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతర కావడంతో, కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగించి భక్తులకు ఎలాంటి అసౌ కర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆర్డీవో వెంకన్న, ఏసీపీ భీమ్ శర్మ, వివిధ శాఖల ఎస్సిలు, డీఈలు, ఏఈలు, సిఐలు, ఎస్సైలు, సర్పంచులు, జాతర కమిటీ చైర్మన్లు, నాయకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అసంపూర్తి భవనం పూర్తి

**పాలకుర్తి వాణి, జనగామ:** Franklin Templeton సంస్థ - రౌండ్ టేబుల్ ఇండియా వారి సహకారంతో జనగాం జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)లోని అసంపూర్తి భవనాన్ని పూర్తిచేసి విద్యార్థి నులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శనివారం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కార్పొరేట్ సంస్థలు సమాజ బాధ్యత తో ముందుకు వచ్చి విద్యాభివృద్ధికి తోడ్పడటం అభినందనీ యమని తెలిపారు.

# రైతులకు గుర్తింపు కార్డు తప్పనిసరి



**పాలకుర్తి వాణి, పాల-కుర్తి :** కేంద్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ఫార్మర్ రిజిస్ట్రేషన్ రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను రాష్ట్రమంతటా ప్రతిష్టా త్మకంగా చేపట్టారు. అందులో భాగంగానే పాలకుర్తి మండలం మల్లంపల్లిలో రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ను ముమ్మరంగా చేపట్టారు . పాలకుర్తి డివిజన్ వ్యవసాయ సహాయ సంచా లకులు అజ్మీర పరశురాం నాయక్, మల్లంపల్లి గ్రామ సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారి ప్యారపు శ్యామల, రైతులు హాజరయ్యారు. పాలకుర్తి ఏడిఏ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి వ్యవసాయ శాఖ ద్వారా చేపట్టే ప్రతి పథకానికి రైతు గుర్తింపు కార్డులు తప్పనిసరి అన్నారు. పాలకుర్తి డివిజన్లో పట్టా పాసు కలిగి ఉన్న ప్రతి రైతు కూడా తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** పేద బీద ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుంద ని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. కొడకండ్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మండలంలోని వివిధ గ్రామా లకు చెందిన 35 మంది అర్హులైన లబ్ధిదారులకు మొత్తం రూ. 45,05,220 విలువైన కళ్యాణల క్ష్మి-షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారుల చేతికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాల సమయంలో ఎదురయ్యే ఆర్థిక భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభు త్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకాలు సామాజిక సమానత్వాన్ని పెంపొంది స్తూ, మహిళల ఆత్మగౌరవాన్ని బలోపేతం చేస్తున్నా యని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హు లైన ప్రతి ఒక్కరికీ అందేలా పూర్తి పారదర్శకతతో అమలు జరుగుతుందని, ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారులకే ఆర్థిక సహాయం చే రుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా మండలంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల లాభాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

పాలకుర్తి వాణి, పాలకుర్తి: పాలకుర్తి దేవరుప్పుల, కొడకండ్ల, పెద్ద వంగర మండలాల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శనివారం కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. బ్లాక్ అధ్యక్షుడు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కుమారస్వామి పాల్గొన్నారు.



### ఎమ్మెల్యేతో నాయకుల సమావేశం

పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డిని పాలకుర్తి మండల నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేలను కలిసిన వారిలో వార్డు సభ్యులు కత్తుల నరేష్ యాదవ్, ప్రముఖ కాంట్రాక్టర్ వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు భాస్కర్, దేవస్థానం మాజీ చైర్మన్ కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుకు డాక్టరేట్ అవార్డు



**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం వడ్డెకొత్తపల్లికి చెందిన జర్నలిస్ట్, నేషనల్ హ్యూమన్ రైట్స్ మండల ప్రతినిధి, సామాజిక సేవలో కుమ్మరి రామ్మూర్తికి గౌరవ డాక్టరేట్ అవార్డు దక్కింది. శనివారం హర్యానా రాష్ట్రంలోని మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ ఫంక్షన్ లో రామ్మూర్తికి డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. డా.రామ్మూర్తి మాట్లాడుతూ.. జర్నలిస్ట్, సామాజిక సేవలో ఇంత గొప్ప గౌరవం దక్కడం ఎంతో గర్వకారణం అని, సామాజిక సేవలో మరింత ముందుకు సాగడానికి ప్రోత్సాహన్నీ ఇస్తుందన్నారు.

## పేకాట ఆడుతున్న వారిపై కేసు నమోదు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో తాండ్ర విశ్వనాథ్ ఇంటి వద్ద పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు ఇంటి పై రైడింగ్ చేసి 5 గురు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. తాండ్ర విశ్వనాథ్, చిగురు కుమార్,లింగనబోయిన గోపాల్, ఎండి బాబు,ఎండి మహబూబ్బాషాలు పేకాట ఆడుతుండగా పోలీసు పట్టుకున్నట్టు తెలిపారు. వారి వద్ద ఉన్న నగదునురు. 16000, 4 మొబైల్ ఫోన్లో 4 ద్విచక్రవాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.,కానిస్టేబుల్ బొజ్జ నరేష్, సూర్యప్రకాష్, రోహిత్ లు పాల్గొన్నారు.

# సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమం

పాలకుర్తి వాణి, పాలకుర్తి: జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా ఇంచార్జ్ కట్టా సుధాకర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి,మండల జిల్లా నాయకులు దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు దొంగరి మహేందర్ ,జిల్లా కార్యదర్శి దుంపల సంపత్ , జిల్లా నాయకులు కమ్మగానీ శ్రీకాంత్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిలు వేల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వర్ మండల ఉపాధ్యక్షులు పబ్బా సంతోష్ ,మండల కార్యదర్శి ఈర్ల రాజు, లకావత్ రవి, గొనె అమరేందర్, రాచురి శ్రీనివాస్,కత్తి సైదులు,ఎలబెల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.





## సోమేశ్వర ఆలయంలో హైకోర్టు రిజిస్టర్ పూజలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం హైకోర్టు రిజిస్టర్ డి.రవీంద్ర శర్మ,సురేఖ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా హైకోర్టు రిజిస్టర్ దంపతులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. జనగామ ఆర్డీవో గోపి రామ్ దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ,అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఎస్సై దూలం పవన్ కుమార్, ఆలయ సిబ్బంది ముంజ రాములు పాల్గొన్నారు.

## జాతర దుకాణముల కోసం వేలం పాట

### రూ.ఆదాయం రు.1,03,000

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం బమ్మెర గ్రామ శివారులో శ్రీ ఆలేటి ఎల్లవ్వ తల్లి అమ్మవారి జాతర 16 నిర్వహించుటకై ఆలయ కార్యవర్గం,బమ్మెర గ్రామ పంచాయతీ పాలక వర్గం గ్రామ ప్రజలు ఖరారు చేశారు. కొబ్బరి కాయలుబత్తిని శ్రీను రు. 70,000, పార్కింగ్ చలపతి రు.18,000, దుకాణములు దండు రాంచంద్రయ్య రు.7000 లడ్డు పులిహోర ప్రసాదం సరఫరా చేసేందుకు పాలకుర్తి చెందిన శంకరయ్య రు.3,500కు వేలంపాట దక్కించుకున్నారు. జాతరలో వైన్స్ నిర్వహించేందుకు వేల వేలం పాటలో ఆలకుంట్ల సైదులు రు 5,000లు పాట పాడారు.





## ఫ్రీ విల్ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం లోని ఈరవెన్ను గ్రామంలో శనివారం ఫ్రీ విల్ సంస్థ వ్యవస్థాపకుడు కొడిశాల వినయ్, సంస్థ అడ్వైజర్ కుడిశాల బాబు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాదరి కుమారస్వామి, లొంక ఐలయ్య, బిర్రు సోమేశ్వర్, జక్కుల రాజు, కొడిశాల బాబు, మహేందర్, డీలర్ కొడిశాల శోభారాణి, పాస్టర్లు జాకోబ్ ఇశ్రాయిల్, మైఖేల్, సంస్థ చైర్మన్ కొడిశాల మానస, ప్రధాన కార్యదర్శి కొడిశాల పవన్ కళ్యాణ్, కోశాధికారి అలువాల నవీన్ పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341